క్లుప్తంగా

ఆర్థిక సాయం



టేకుమట్ల: మండలంలోని పెద్దంపల్లి గ్రామానికి చెందిన పైడిపెల్లి సంపత్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను మృతుడి బాల్య మిత్రులు సోమవారం పరామర్శించి ఆర్థిక సాయం అందించి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కన్నూరి రమేశ్, పైడిపెల్లి తిరుపతి, రవీస్, లక్ష్మన్, సతీష్, ఈర్ల సతీష్ పాల్గొన్నారు.

భూమి కేటాయించాలని వినతి



కాళేశ్వరం: మహదేవపూర్ మండల కేంద్రంలో గిరిజన సహకార సంస్థ పెట్రోల్‌బంకుకు ప్రభుత్వ భూమిని కేటాయించాలని అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డిటీ కృష్ణకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు లింగాల రామయ్య, లక్ష్మణ్, వెంకటేశ్వర్లు, చందు, మల్లేశ్, జక్కయ్య తదితరులు ఉన్నారు.

వ్యక్తి అదృశ్యం



చిట్యాల: మండలంలోని గోపాలపూర్ గ్రామానికి చెందిన ఎర్రబోయిన సతీశ్ (38) అదృశ్యమయ్యాడు. ఆదివారం నుంచి కనబడక పోవడంతో కుటుంబ సభ్యులు సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్సై ఎస్సై శ్రావన్‌కుమార్ సిబ్బందితో కలిసి మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన నాయకులకు, ప్రజలకు సమాచారం ఇచ్చి గాలింపు చేపట్టారు. ఆచూకి తెలిసిన వారు ఈ నంబర్‌లకు 87126 58145, 87126 58124, 87125 25300 సమాచారం అందించాలని ఎస్సై తెలిపారు.

అనారోగ్యంతో వ్యక్తి మృతి

భూపాలపల్లి రూరల్: అనారోగ్యంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన భూపాలపల్లి పట్టణంలో సోమవారం చోటు చేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని సుభాష్ కాలనీకి చెందిన గుజ్జ రమేశ్ (54) ట్రైలర్ వృత్తి చేస్తు జీవనం సాగించేవాడు. గతంలో భార్య మృతి చెందగా ఇద్దరు కూమారులతో కలిసి ఉండేవాడు. కాగా, ఐదు నెలల క్రితం అతడి పెద్ద కుమారుడు క్రాంతి అనారోగ్యం మృతి చెందాడు. కుమారుడి మృతిని తట్టుకోలేక కొన్ని నెలలుగా రమేశ్ మద్యానికి బానిసయ్యాడు. మద్యం తాగుతూ సరిగా భోజనం చేయకుండా ఉండడంతో అనారోగ్యాని గురై ప్రభుత్వ డిగ్రీ కాలేజీ సమీపంలో గల స్ట్రీట్ వెండర్ షాప్ వద్ద చనిపోయాడు. ఈ మేరకు మృతుడి కుమారుడు గుజ్జ రాజేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు సీఐ నరేష్‌కుమార్ తెలిపారు.

బియ్యం అందజేత



కన్నాయిగూడెం: మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కొవ్వూరి రోశయ్య తల్లి అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని పార్టీ మండల అధ్యక్షుడు అప్సర్ పాషా ఆధ్వర్యంలో పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేశారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు మంగలారపు సత్యం, సుధాకర్, మల్లికార్జున, తడకల మధూకర్ పాల్గొన్నారు.

పరామర్శ

ములుగు రూరల్: మండలంలోని దేవగిరిపట్నం గ్రామానికి చెందిన వాంకుడోత్ జవహర్‌లాల్ అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్ సోమవారం పరామర్శించారు. జవహర్‌లాల్ మృత దేహం వద్ద పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట నాయకులు రమేశ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, రాందాస్, బాలు తదితరులు ఉన్నారు.

నేలమట్టమైన పూరిల్లు

వాజేడు: మండల పరిధిలోని జగన్నాథపురం జగన్నాథపురం గ్రామానికి చెందిన సోమిడి దేవమ్మ నర్సయ్యలకు చెందిన గుడిసె సోమవారం కూలి పోయింది. గుడిసె కూలిన విషయం తెలుసుకున్న అధికారులు అందుకు సంబంధించిన వివరాలను ఉన్నతాధికారులకు పంపించారు.

మంగపేటలో..

మంగపేట: మండలంలోని కమలాపురంలోని ఎస్సీ కాలనీకి చెందిన గాజర్ల పెద్దబాబు పూరిల్లు ఆదివారం అర్ధరాత్రి వర్షానికి కూలి నేల మట్టమైంది. ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో ఇల్లు కూలుతున్న శబ్దానికి బయటకు రావడంతో ప్రాణాప్రాయం తప్పిందని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. కూలీపనులు చేసుకుని జీవనం సాగించే తమ కుటుంబాన్ని ప్రభుత్వ ఆర్థికంగా ఆదుకోవాలని వేడుకున్నారు.

ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

కాళేశ్వరం: ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ జున్ను విజయ్‌కుమార్ అన్నారు. సోమవారం మహదేవపూర్ డిగ్రీకళాశాలలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో కాళోజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా దేశానిది అన్న కాళోజీ వాఖ్యం మనకు ఎంతో ఆదర్శనీయమన్నారు. తన జీవితాంతం తెలంగాణకు పాటుపడిన కాళోజి జయంతిని భాషా దినోత్సవంగా నిర్వహించుకోవడం గర్వ కారణం అని కొనియాడారు. ఆయన నుంచి మనం అవినీతి అన్యాయాలపై ప్రశ్నించడం నేర్చుకోవాలని, అప్పుడే సమాజం పురోగతిని సాధిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రాజు, డాక్టర్ మాధవి, రమేశ్, పరశురాం, మున్నయ్య, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

చిట్యాల: మండలంలోని జడల్‌పేట ఉన్నత పాఠశాలలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను ప్రధానోపాధ్యాయుడు మధు, తెలుగు భాషా పండితుడు రఘుపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ యాస, భాషా గొప్పతనాన్ని చాటి చెప్పిన గొప్ప కవి కాళోజీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పావణి, లావణ్య, శరత్‌బాబు, రజిత, లింగయ్య, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



కాళేశ్వరం: కాళోజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

కాటారం: కాటారం, మహాముత్తారం మండలాల్లో తెలంగాణ భాషా దినోత్సవం, కాళోజీ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రాల్లోని మండల పరిషత్ కార్యాలయాలు, కేజీబీవీ, గిరిజన గురుకుల బాలుర సంక్షేమ కళాశాల, ధన్వాడ హై స్కూల్‌తో పాటు సరస్వత సమితి ఆధ్వర్యంలో వేడుకల్లో భాగంగా కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాహిత్యరంగంలో కాళోజీ అందించిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో కాటారం ఎంపీడీఓ అడ్డూరి బాబు, మహాముత్తారం ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీఓ వీరస్వామి, కేజీబీవీ ప్రిన్సిపాల్ చల్ల సునీత, సరస్వత సమితి వ్యవస్థాపకులు గద్దం లక్ష్మయ్య, కుమారస్వామి, ఆలోతు ప్రతాప్, సురేశ్, అడప శ్యాం, ధన్వాడ హెచ్‌ఎం శ్రీదేవి, గురుకులం ప్రిన్సిపాల్ లాల్, పంచాయతీ కార్యదర్శి ఈర్నాల ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి మండలంలోని నాగారం పాఠశాలలో కాళోజీ జయంతి వేడుకలను ఏంపీయూపీఎస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు దిల్షాద్ కాళోజీ చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక అనే ఆలోచన కలిగిన ప్రజాస్వామ్యవాదిగా పేదల పక్షపాతిగా అణచివేత అసమానతలపై ఎదురొడ్డిన పోరాటయోధుడు కాళోజీ అన్నారు. సమాజంలో ఉన్న అవినీతిని అక్రమాలను అన్యాయాలను ఎదురించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయలు విజేందర్, రమేశ్, శోభన్ బాబు, హుస్సేన్, శ్రీదేవి పాల్గొన్నారు.



భూపాలపల్లి రూరల్: కాళోజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఉపాధ్యాయులు



చిట్యాలలో..



కాటారంలో..

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కాళేశ్వరం: లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ ప్రహ్లాద్‌రాథోడ్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు అన్నారు. మహాదేవపూర్ మండలంలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో సోమవారం పెద్దంపేట వాగు, మేడిగడ్డ బరాజ్‌లను సందర్శించి వరదలను పరిశీలించారు. భారీ వర్షాలు కురుస్తున్నందున గోదావరి, వాగులు, చెరువుల్లోవరద ఉధృతి ఉందని తెలిపారు. భారీ వర్షాల వలన గోదావరి నీటి మట్టం పెరిగుతుందని పశువుల కాపర్లు, ప్రజలు ఎవరు అటు వైపు వెళ్లొద్దని గ్రామాల్లో టాంటాం వేయించాలని పేర్కొన్నారు.



పెద్దంపేటవాగును పరిశీలిస్తున్న అధికారులు

నాణ్యమైన భోజనం అందించాలి



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న అధికారులు

మల్హర్: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ శ్యామ్ సుందర్ తెలిపారు. మండలంలోని మల్లారం గ్రామ పంచాయతీ పరిధిలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలోని మధ్యాహ్న భోజనాన్ని వారు సోమవారం పరిశీలించారు. వంటి గది, వంట సామగ్రి, ఆర్‌ఓ ప్లాంట్‌ను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఉపాధ్యాయులకు, నిర్వాహకులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి వారు మధ్యాహ్న భోజనం చేశారు.

రాళ్లదాడి నిందితులపై చర్య తీసుకోవాలి

చిట్యాల: నిర్మల్ జిల్లా, తానూరు మండలంలో దళితులపై జరిపిన రాళ్లదాడి నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్య తీసుకోవాలని అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పుల్ల మల్లయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రోజు రోజుకు దళితులపై దాడులు పెరుగుతున్నాయని, దళితులపై దాడులను నిలువరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎవైఎస్ నాయకులు గుర్రం రాజేందర్, తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పుల్ల మల్లయ్య

స్వయం ఉపాధితోనే మహిళల అభివృద్ధి



మగ్గం స్టాండ్‌లను అందజేస్తున్న ఎస్సై తాజొద్దీన్



సీడీపీఓను సన్మానిస్తున్న ఆలయ నిర్వాహకులు, శిక్షణ సభ్యులు

ఏటూరునాగారం: స్వయం ఉపాధితోనే మహిళల అభివృద్ధి అని ఎస్సై తాజొద్దీన్ అన్నారు. మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో నెల రోజులుగా ఎస్‌బీఐ, స్వయం ఉపాధి ద్వారా నిర్వహిస్తున్న మగ్గం వర్క్ సోమవారం ముగిసింది. ఈ సందర్భంగా మగ్గం వర్క్ నేర్చుకున్న 35 మంది మహిళలకు ఎస్సై సొంత ఖర్చులతో ఉచితంగా మగ్గం స్టాండ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా ఆలయం చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, ఉపాధ్యక్షుడు పర్వతాల కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి బచ్చు సతీశ్, కోశాధికారి వెంకట్రావు, సహాయ కార్యదర్శి గంజి రమేశ్, సలహాదారు నర్సింహా చారి, పెద్దలు మాదవ్, రాజ్ కుమార్ అనంతుల రజిత, సృజన తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యంతోనే గుర్తింపు

మహిళల్లో ఉన్న నైపుణ్యంతోనే గుర్తింపు లభిస్తొందని సీడీపీఓ ప్రేమల అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో నిర్వహించిన మగ్గం శిక్షణ కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. స్వయం ఉపాధితోనే వారి కుటుంబం ఆర్థికంగా ఎదుగుతుందన్నారు. చదువుకొని ఉద్యోగం పొందాలని ప్రయత్నాలతోపాటు మనకు ఉన్న వనరులతో ఎదగాలనే తపన కూడా ఉండాలన్నారు. అనంతరం సీడీపీఓను ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో చైర్మన్ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తత అవసరం



పరీక్షలు చేస్తున్న వైద్యసిబ్బంది

టేకుమట్ల: సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఆశాజ్యోతి అన్నారు. మండలంలోని కుందనపల్లిలో డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జ్వర పీడితుల నుంచి రక్త నమూనాలను సేకరించి, 106 మందికి వైద్య పరీక్షలు చేసి మందులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం దోమల వల్ల డెంగీ, మలేరియా, చికెన్‌గున్యా వంటి వ్యాధుల బారిన పడుతున్నారని, కావున ప్రతీ ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎక్కువ నీటి నిల్వలు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నీటి నిల్వల్లో పెరిగే దోమల వల్ల డెంగీ జ్వరం వస్తుందన్నారు. జ్వరం వచ్చినట్లు అనిపిస్తే వెంటనే స్థానిక ప్రభుత్వ ఆస్పత్రుల్లో చికిత్స పొందాలని సూచించారు. అలాగే కాచి చల్లార్చిన నీటిని తాగాలని అన్నారు. హెచ్‌ఈఓ జమాలుద్దీన్, హెచ్‌వీ విజయ, హెచ్‌ఏ కృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి దబ్బెట స్రవంతి, ఏఎన్‌ఎంలు స్వరూప, శిరీషా, ఆశ కార్యకర్తలు అరుణ, లత, రాజేశ్వరీ ఉన్నారు.

ఆటోలకు నంబరింగ్ లేకుంటే చర్యలు

టేకుమట్ల: మండలంలోని అన్ని గ్రామాల్లో తిగితే ఆటోలకు సీరియల్ నంబర్లు వేసుకోవాలని, నంబరింగ్ లేని ఆటోలపై చర్యలు తీసుకుంటామని ఎస్సై గోగికారి ప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో 35 ఆటోలకు సీరియల్ నంబర్లు వేపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రయాణ సమయంలో ఏదైన సంఘటనలు చోటు చేసుకున్నప్పుడు కేసును ఛేదించడం సులభతరమని అన్నారు. ప్రయాణికులకు సైతం మండల ఆటోలను గుర్తించడం సులభం కావున నంబరింగ్ తప్పనిసరి అన్నారు. ఇతర మండలాల ఆటోలు వచ్చినప్పుడు వాటిని గుర్తించి, అవి ఏ మండలానికి చెందినవో తెలుసుకునే వీలుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మల్లన్న, కానిస్టేబుళ్లు మహేందర్, సుమన్, నాగరాజు, ఆటో యూనియన్ అధ్యక్షుడు దొడ్ల కోటి, ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

నిర్వాహకులు జాగ్రత్తగా ఉండాలి

టేకుమట్ల: గణపతి నవరాత్రి ఉత్సవాల మండప నిర్వాహకులు నిత్యం అప్రమత్తంగా ఉండాలని ఎస్సై గోగికారి ప్రసాద్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ముదిరాజ్ కాలనీలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గణపతి మండపాల వద్ద ప్రతీ రోజు నిర్వాహకులు ఉండాలన్నారు. మండపాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ కనక్షన్ చోట జాగ్రత్తగా ఉంటూ, ఇతరులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌండ్‌ను తగ్గించాలన్నారు. ఆయన వెంట కానిస్టేబుల్ సుమన్, మండప నిర్వాహకులు ఉన్నారు.



మొక్కులు చెల్లిస్తున్న ఎస్సై గోగికారి ప్రసాద్

పెద్ద దిక్కును కోల్పోయాం..

కాళేశ్వరం: మహదేవపూర్ మాజీ సర్పంచ్, దేవస్థాన మాజీ చైర్మన్ గుడాల కృష్ణమూర్తి మృతితో గ్రామం పెద్దదిక్కును కోల్పోయిందని పలువురు పేర్కొన్నారు. పంచాయతీ కార్యాలయంలో సోమవారం సంతాపసభ నిర్వహించి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. అన్ని కార్యక్రమాలలో గుడాల కృష్ణమూర్తి చురుకుగా పాల్గొనే వారని, అందరిని కలుపుకునేవారని గర్తు చేశారు. మాజీ విండో చైర్మన్ ఎనమంద్ర వామన్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, మాజీ ఎంపీపీ రాణిబాయి, సింగిల్ విండో చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, సీనియర్ సిటిజన్ సిరిపురం రాజేశ్వర రావు, అంకన్న, అడప రాజయ్య, బి రామారావు, సట్ల సత్యనారాయణ, పుర ప్రముఖులు ఆన్కారి ప్రభాకర్, ఎండి బాబొద్దిన్, జాడిగట్టయ్య, ప్రవీణ్, పోత రమేష్, జనగామ పోచం పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న నాయకులు

భద్రకాళీ దేవస్థానంలో పట్టుచీర పంచాయితీ

- పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు..
- చీర ఇస్తామనడంతో వెనక్కి తీసుకున్న భక్తురాలు

రామన్నపేట : వరంగల్ భద్రకాళీ దేవస్థానంలో అమ్మవారికి సమర్పించిన ఓ పట్టుచీర పంచాయితీ పోలీస్‌స్టేషన్‌కు చేరింది. తిరిగి చీర ఇస్తామని అలయ సిబ్బంది పేర్కొనడంతో వివాదం సద్దుమణిగింది. వివరాల్లోకి వెళితే.. రమ అనే భక్తురాలు తన స్నేహితురాలితో కలిసి ఆగస్టు ఒకటిన రూ.10వేల విలువగల పట్టుచీరను భద్రకాళి అమ్మవారికి కట్టించేందుకు దేవస్థానంలో అప్పగించింది. ఈ చీరను పెళ్లి కోసం కొన్నామని, అమ్మవారికి కట్టించిన అనంతరం తిరిగి తీసుకెళ్తామని దేవస్థాన సిబ్బందికి చెప్పింది. అమ్మవారికి చీర కట్టిన సిబ్బంది ఆగస్టు 3వ తేదీన సదరు భక్తురాలికి వాట్సాప్ ద్వారా ఫొటో కూడా పంపించారు. తరువాత రోజున రమ వాళ్ల బంధుమిత్రులు మరణించడంతో దేవస్థానానికి రాలేదు. మూడు రోజులక్రితం దేవస్థానానికి వెళ్లిన రమకు.. చీర పోయిందని సమాధానం ఇచ్చారు. దీనిపై ఇరువురి మధ్య కొంత వివాదం నడిచింది. రమ పోలీస్‌కానిస్టేబుల్ కావడంతో మట్టెవాడ పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేయడంతో ఈఓ శేషుభారతి స్పందించారు. భక్తురాలి చీర పోలేదని, టెండర్ ప్రక్రియలో పాల్గొన్న వ్యక్తి విక్రయించారని, భక్తురాలికి తిరిగి చీర ఇస్తామని పేర్కొన్నారు. ఈఓ వివరణతో రమ పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదును వెనక్కి తీసుకుంది.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ములుగు రూరల్: వినతిపత్రం ఇస్తున్న కార్మికులు



వెంకటాపురం(ఎం)లో..



వెంకటాపురం(కె)లో..

ములుగు రూరల్: మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ అన్నారు. ఈ మేరకు సోమవారం మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేట్ పరం చేసే విధానాన్ని విరమించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకురాళ్లు రాజకుమారి, లక్ష్మి, కమలక్క, భాగ్య, పద్మ పాల్గొన్నారు.

ఏటూరునాగారం: సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని విరమించుకోవాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ నాయకురాలు పోరెడ్డి ప్రమీల అన్నారు. హరేరామ హరేకృష్ణ ఫౌండేషన్ ద్వారా వంటలు చేసే ప్రయత్నాలను మానుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ హెడ్మాస్టర్ సాంబశివ రావుకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. మార్కెట్ ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు తరగతి తో సంబంధం లేకుండా ప్రతీ విద్యార్థికి రూ. 25 చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామక్క, సరోజన, సమ్మక్క, సమ్మక్క, బుజ్జక్క, పార్వతి, లక్ష్మి, లక్ష్మి పాల్గొన్నారు.

వెంకటాపురం(ఎం): మార్కెట్‌లో పెరిగిన ధరలకనుగుణంగా మెనూ చార్జీలు తరగతితో సంబంధం లేకుండా ప్రతి విద్యార్థికి రూ.25లు చెల్లించాలని కోరుతూ మధ్యాహ్న భోజన కార్మికులు సోమవారం ఎంఈఓ కార్యాలయాధికారి స్వాతికి వినతిపత్రం అందించారు. మధ్యాహ్న భోజన పథకం ప్రైవేటు పరం చేసే విధానాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియాన్ నాయకులు శోభ, పోశమ్మ, సరిత, ప్రమీల, లక్ష్మి, రమ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.


వెంకటాపురం(కె): మధ్యాహ్న భోజన వంట కార్మికులను తొలగించకుండా జీఓను విడుదల చేయాలని కోరుతూ సోమవారం ఏఐటీయుసీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు విద్యాశాఖ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఏఐటీయుసీ మండల కార్యదర్శి కట్ల రాజు, కుడుముల సమ్మక్క, రాజేశ్వరి, సరోజిని, నాగేశ్వరి, జ్యోతి, మల్లమ్మ, పార్వతి తదితరులు ఉన్నారు.

మంగపేట: పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నిర్వాహణను హరే రామ, హరే కృష్ణ ఫౌండేషన్ ద్వారా నిర్వహించేందుకు ప్రయత్నించడాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని కోరుతూ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ మండల కమిటీ(సీఐటీయూ) ఆధ్వర్యంలో సోమవారం మండల విద్యావనరుల కేంద్రంలో కార్యాలయ ఉద్యోగికి వినతిపత్రం అందజేశారు. కార్మికులు ఫర్వీన, భారతి, రాజకుమారి, తులసి, అమీన, సఫియ, అఖిల, సంపూర్ణ, రమాదేవి, సుధ, సమ్మక్కతో పాటు తదితరులు పాల్గొన్నారు.



ఏటూరునాగారం: వినతిపత్రం అందజేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

రాకపోకలు బంద్



రోడ్డుకు అడ్డుగా నిలిపిన ట్రాక్టర్

రేగొండ(కొత్తపల్లిగోరి): కొత్తపల్లిగోరి మండలంలోని జమ్‌షేడ్‌బేగ్‌పేట వద్ద బ్రిడ్జి నిర్మాణంలో ఉండటంతో తాత్కాలిక రోడ్డు ఏర్పాటు చేశారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు తాత్కాలిక రోడ్డు పైనుంచి వరద ప్రవహిస్తుంది. దీంతో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రాంప్రసాద్‌రావు రవాణా నియంత్రణకు బ్రిడ్జి ఇరు వైపులా ట్రాక్టర్‌లతో బారికేడ్లను ఏర్పాటు చేసి రాకపోకలను నిలిపివేశారు.